అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : మంత్రి తుమ్మల

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ముదిగొండ, జనవరి 27 : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు చేరుతాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం పట్టణంలోని 15వ డివిజన్‌లో రూ.8 కోట్ల 45లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటలు ఇక్కడ కొందరు రైతులు బాగా సాగు చేస్తున్నారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్‌పామ్‌కు మారాలన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.52 వేలు సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికలాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకూ కూరగాయలు, ఇతర అంతర పంటలు వేసి ఆదాయం పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, నీరజ, అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పోలీస్ అధికారికి సీపీ అభినందన

మామిళ్లగూడెం, జనవరి 27 : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు పోలీస్‌స్టేషన్లలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఎస్‌ఐగా ఉద్యోగోన్నతి పొందిన జి.కృష్ణారావును సోమవారం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు అభినందించారు.

అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పించండి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎస్ఎంసీ చైర్మన్

బోనకల్లు, జనవరి 27: 'మన ఊరు–మన బడి'కి సంబంధించి బిల్లులు ఇప్పించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఎస్ఎంసీ మాజీ చైర్మన్ తహసీల్దార్ అనిశెట్టి పొన్నంచందర్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యకు వినతిపత్రాలు అందజేశారు. అధికారులకు సీపీఎం నాయకుడు తెల్లాకుల శ్రీనివాసరావుతో కలిసి వినతిపత్రం అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని బోగినబోయిన కళావతి W/o: సత్యం (లేటు),వయస్సు: 48సం||లు,వృత్తి:గృహిణి, నివాసం: ఇం.నెం. 1-147/A, ఏన్కూరు గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, ఏన్కూరు గ్రామపంచాయితీలో చేరిన ఏన్కూరు గ్రామ రెవిన్యూ రికార్డును చెందిన గృహసహిత నివేశన స్థలము, విస్తీర్ణము : 302.88 చ||గ|| ఇందుకు సరియగు 253.23 చ||మీ|| అందుగల ఇంటి నెం. 1-152/1, అసెస్మెంట్ నెం.1756 గా గల గృహము యొక్క ఎసిసి నిర్మాణ వైశాల్యము 888.0 చ||అ||, డాక్యుమెంట్ : 4352/2024,అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగ్‌లతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ. 8,000 లు అట్టి గృహము యొక్క వయస్సు : 20సం||లు అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు, కొలతలు:తూర్పు:గ్రామపంచాయితీ రోడ్డు, పడమర: గోరింట్ల సత్యం గారి ఖాళీ స్థలము, ఉత్తరము: బోగినబోయిన నరసింహారావు గారి ఖాళీ స్థలము, దక్షిణము : నాగనబోయిన వెంకటేష్ గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

30 నుంచి మహా విద్యాయాగం

సత్తుపల్లిటౌన్, జనవరి 27: సత్తుపల్లి పట్టణంలోని శ్రీలక్ష్మీగణపతి దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 30వ తేదీ నుంచి 15 రోజుల పాటు ఈ యాగం కొనసాగుతున్నట్లు యాగ నిర్వాహకులు తేరాల సుబ్రమణ్యశాస్త్రీ, వాణీ సోమవారం తెలిపారు. శ్యామల నవరాత్రులను పురస్కరించుకొని ఈ యాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 15 రోజుల పాటు కొనసాగే యాగంలో ప్రతిరోజు మొదటిరోజు జరిగిన కార్యక్రమాలు పూర్తయ్యే వరకు కొనసాగిస్తామని, ఈ మహా యాగంలో భక్తులందరూ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి పరమదేవత కృపకు పాత్రులు కావాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి 0తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని మహాదాస్యం అయ్యప్ప, S/o. కృష్ణమూర్తి, వయస్సు : 33 సం||లు, వృత్తి : వ్యాపారం, నివాసం: ఇ.నెం. 10-213, వెంగళరావ్ నగర్-10, అయ్యగారిపేట, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్, ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, సత్తుపల్లి మండల పరిషత్ గంగారం గ్రామపంచాయితీ, బేతుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా గంగారం గ్రామంలో ఉన్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం 43/అ/2, 43/అ/3, డాక్యుమెంట్ నెం: 563/2017, మింజుమలే ప్లాట్ నెం.29, దాఖలా 229 చ||గ|| లకు సరియగు 191.471 చ||మీ||ల నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు: పసల మల్లికార్జునరావు గారి భూమి, ఆస్తికొలత:36 అడుగులు,దక్షిణము:ప్లాటు నెం.28 దాఖలా స్థలము, ఆస్తికొలత:56.10అడుగులు,పడమర: 30అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తికొలత : 36 అడుగులు,ఉత్తరము:ప్లాటు నెం. 30 దాఖలా స్థలము, ఆస్తికొలత : 57.8అడుగులు.

ఇట్లు : గంధ్ర దీనదయాళ్
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మధిర బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని బంధం నాగేంద్ర,W/o:వెంకటేశ్వర్లు,వయస్సు: 51సం||లు, వృత్తి: గృహిణి, నివాసం: రామాపురం గ్రామం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధి, బోనకల్ మండలం, రామాపురం గ్రామపంచాయితీ గ్రామములోని గల 457.10 చ||గ|| విస్తీర్ణమూ గల స్థిరాస్తి, స్థలము మరియు ఇట్టి స్థలములో గల ఇంటి నెం.2-60(అసెస్మెంట్ నెం.164), డాక్యుమెంట్: 2859/2024, గా గల ఇంటి యొక్క ఆర్‌సిసి కట్టుబడి విస్తీర్ణము : 753.39 చ||అ||టాయ్‌లెట్స్ యొక్క ఆర్‌సిసి కట్టుబడి విస్తీర్ణము : 53.01 చ||అ||, ఇట్టి ఇంటికి గల కట్టుబడులు, వగైరాలతో సహా గల ఆస్తికి హద్దులు:తూర్పు: గ్రామ పంచాయితీ రోడ్డు, దక్షిణము :గుడిపూడి వెంకయ్య గారి ఇల్లు, పడమర : జవ్వాజి కిరణ్ గారి స్థలము, ఉత్తరము:యడ్లపల్లి సత్యనారాయణ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని సింగపోగు తులిశమ్మ, W/o. కేశవరావు, వయస్సు :34సం||లు, వృత్తి : గృహిణి, నివాసం: ఇ.నెం. 2-90, ఎస్‌సి కాలనీ, లింగపాలెం గ్రామం వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్, ఖమ్మం, వేంసూరు మండలపరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, వేంసూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా లింగపాలెం గ్రామపంచాయితీలో గల 968 చ||గ|| స్థలము మరియు అందు నిర్మితమైన ఇంటి నెం.2-103/ గా గల (అసెస్మెంట్ నెం. 549) గల 441 చ||అ|| ఫ్లింథ్ ఏరియా గల నాలుగు గదుల ఆర్‌సిసి బిల్డింగ్, 34322 - 01018 నెంబరు గల విద్యుత్ సర్వీసు, డాక్యుమెంట్ నెం: 1875/2024, గ్రామపంచాయితీ మంచినీటి పంపు టాయ్‌లెట్స్ నాలుగువైపుల ప్రహరీ గోడ యుక్తముగా గల స్థిరాస్థినికు హద్దులు మరియు కొలతలు:తూర్పు: గ్రామపంచాయితీ రోడ్డు, ఆస్తికొలత:72.6అడుగులు, పడమర : సింగపోగు వెంకటేశ్వరరావు గారి గృహము, ఆస్తికొలత:72.6అడుగులు, ఉత్తరము: సింగపోగు వెంకటేశ్వరరావు గారి గృహము, ఆస్తికొలత:120 అడుగులు, దక్షిణము : సింగపోగు చిన్న వెంకటేశ్వరరావు గారి గృహము, ఆస్తికొలత:120 అడుగులు.

ఇట్లు : గంధ్ర దీనదయాళ్
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

ఫిబ్రవరి 10న మాత్రలు వేయించండి
అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

సమీక్షలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

ఖమ్మం సిటీ, జనవరి 27: నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణ, కుష్ఠు వ్యాధిగ్రస్తులకు చికిత్స అంశాలపై జిల్లా వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సులోపు ఉన్న వారందరికీ మాత్రలు వేయించాలని సూచించారు. కడుపులోని నులి పురుగులు చాలా ప్రమాకరమని, వాటి వలన రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. వాటిని నివారిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చని చెప్పారు. జిల్లాలోని 1,840 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 74,641 ఐదేండ్లలోపు పిల్లలకు 1,618 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గుర్తించిన మొత్తం 2,36,676 మంది విద్యార్థులకు ఆల్బెండజోన్ మాత్రలు వేయించాలన్నారు. ఫిబ్రవరి 10న మాత్రలు తీసుకోని వారికి 17వ తేదీన తప్పనిసరిగా అందించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి, ఎయిడ్స్, లెప్రసీ నియంత్రణ అధికారి, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, డీఈవో సోమశేఖరశర్మ, డీడబ్ల్యూవో కే రాంగోపాల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

బోనకల్లు, జనవరి 27: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా బాధ్యులు రత్నకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో పీఆర్‌టీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో యూపీఎస్ విధానాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించాలని కోరుతూ తహసీల్దార్ అనిశెట్టి పొన్నంచందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కొమ్ము శ్రీనివాసరావు, సీ.హెచ్.రవికుమార్, మాదినేని వెంకటేశ్వరరావు, ఝాన్సీరాణి, కొండలరావు, రవికిరణ్, రాజేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం అర్బన్, జనవరి 27 : ఉద్యోగుల జీతంలో 1శాతం కట్ చేసి అయినా హెల్త్‌కార్డు ఇవ్వాలని, పీఆర్‌సీ ప్రకటించాలని మాజీ ఎమ్మెల్సీ బీ మోహన్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పీ వెంకటరెడ్డి అన్నారు. రానున్న శాసన మండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీఆర్‌టీయూ టీఎస్ అధికార అభ్యర్థి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. యలమద్ది వెంకటేశ్వర్లు, ఆర్.రంగారావు, కట్టా శేఖర్‌రావు, సతీష్, ఆంజనేయులు, వెంకటనర్సయ్య, లక్ష్మణరావు, రమణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం అర్బన్, జనవరి 27 : పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 4, 5వ తేదీల్లో భద్రాచలంలో జరిగే కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు గుర్తించారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మణ్, వెంకటేష్, పృథ్వి, యశ్వంత్ పాల్గొన్నారు.

వైరాటౌన్, జనవరి 27: ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్స్‌ను వైరా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆవిష్కరించారు. వెంకటేష్, శ్రీకాంత్, స్పందన, అనూష, అలేఖ్య, నవీన్, ప్రసాద్, యశ్వంత్, పృథ్వీ, అనిల్, రాజేష్, వినయ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి

వైరాటౌన్, జనవరి 27: అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ వైరా డివిజన్ కార్యదర్శి అర్జున్‌రావు డిమాండ్ చేశారు. వైరాలోని విక్రమ్‌భవన్‌లో జరిగిన ఆ పార్టీ డివిజన్ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 29వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. పాశం అప్పారావు, తడికమళ్ళ సీతారాములు, యలదండి బాబు, బండారు భద్రయ్య, కె.దర్గయ్య, గోగుల సోములు, గడ్డం లక్ష్మణ్, సునావత్ శ్రీనివాస్, మేడి కొండలరావు, రాపోలు కృష్ణ, గండికోట లక్ష్మణ్, గుగులోతు శివ, బి.ప్రతాప్, మోదుగు లాలమ్మ, వరికూటి మరియమ్మ పాల్గొన్నారు.

వైరా మండల కుమ్మరుల సమావేశం

మాట్లాడుతున్న కుమ్మరులు

వైరాటౌన్, జనవరి 27: వైరా మండలంలో గుమ్మడిదల వెంకటనారాయణ ఆధ్వర్యంలో కుమ్మరుల ఐక్యతను చాటుతూ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. కుమ్మరుల ప్రాతినిధ్యం పెరగాలని, కుమ్మరులు సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకెళ్లాలని అన్నారు. సమావేశంలో సిలువేరు జనార్ధన్, దరిపల్లి చంద్రశేఖర్, చలిగంటి బిక్షం, దునుకు వేలాద్రి, దరిపల్లి వీరబాబు, కొల్లూరి పరశురాం, విలాసాగరం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సంగెపు వెంకటేశ్వర్లు, నగంటి ప్రాసద్, సంగెపు కృష్ణ, దరిపల్లి సాయి, గుడిమెట్ల రవి, మధు, విలాసాగరం, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణకు పద్మశ్రీ ఇవ్వడం పట్ల హర్షం


హర్షం వ్యక్తం చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

వేంసూరు, జనవరి 27: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడం పట్ల ఎంఆర్‌పీఎస్ మండల నాయకులు, మాదిగ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్లపాడు సెంటర్‌లో సోమవారం పటాకులు కాల్చి, కేక్ కట్ చేసి మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కోటగిరి బాలస్వామి, రావూరి శ్రీనివాస్, విజయ్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, వెంకన్నబాబు పాల్గొన్నారు.

శెభాష్ డాక్టర్ సాబ్..

సత్తుపల్లిటౌన్, జనవరి 27: సత్తుపల్లి వైద్య విధాన పరిషత్ ప్రధాన వైద్యులు డాక్టర్ కే.వెంకటేశ్వర్లు తీసుకుంటున్న చొరవకు పలువురు శెభాష్ డాక్టర్ సాబ్ అంటున్నారు. ప్రతిరోజు ఆసుపత్రిలో రోగులకు కాంట్రాక్టర్ ద్వారా అందించే భోజనాన్ని ఆయన తెప్పించుకొని నాణ్యతను పరిశీలించారు. రోగులకు అందించే భోజనంలో నాణ్యత లోపిస్తే వెంటనే వాటిని మార్చేయాలని కాంట్రాక్టర్‌కు సూచనలు చేస్తున్న ప్రధాన వైద్యుడిని పలువురు అభినందిస్తున్నారు.

నేర రహిత సమాజం కోసమే సీసీ కెమెరాలు

ముదిగొండ, జనవరి 27: నేర రహిత సమాజం కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఐ మురళీ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో దుఖానదారులతో సీసీ కెమెరాలపై సోమవారం అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేరాల నియంత్రణ, భద్రతలో సీసీ కెమెరాలు కీలక భూమిక పోషిస్తాయన్నారు. సీసీ కెమెరాలతో 90 శాతం నేరాలు నియంత్రించవచ్చని అన్నారు. దుఖానాల్లో తప్పనిసరిగా కెమెరాలు ఉండాలని, గ్రామాల్లో ప్రధాన కూడల్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

మహిళలపై దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ముదిగొండ, జనవరి 27: సమాజంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అనంతరాములు అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఓ సంస్థ ఏర్పాటు చేసిన గ్రాస్ రూట్ స్టేక్ హోల్డర్స్ అనే శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా నానాటికి పెరిగిపోతుందనీ, ఇది గ్రామాలకూ విస్తరించడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. బాలికలే లక్ష్యంగా అక్రమ రవాణా జరుగుతుందని అన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, ప్రవర్తించినా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కొణిజర్ల, జనవరి 27: మండలంలోని తనికెళ్ల ఎస్కేప్ లాకుల సమీపంలో ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానిక ఎస్సై సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 15 నుంచి 20 రోజుల క్రితం కాల్వలో పడి మృతిచెందిన పురుషుడు మృతదేహాన్ని స్థానికులు గుర్తించి సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, మృతుడు టీ షర్ట్, జీన్స్ పాయింట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అన్నం పౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు మృతదేహాన్ని వెలికితీసేందుకు సహకరించారు.

ప్రశంసా పత్రాలు అందజేత

కొణిజర్ల, జనవరి 27: స్థానిక గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల తనికెళ్ల నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ కె.నాగార్జునరావు, ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో సేవలు అందించే ప్రిన్సిపాల్ ఏ.రజిత, ఏవో కె.చంద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎం.గురుమూర్తికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

వైరాటౌన్, జనవరి 27: మండలంలోని గొండ్లపాలెం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వైరా రిజర్వాయర్ ఎడమ కాల్వలో పల్టీ కొట్టడంతో యువకుడు అక్కడికక్కడ మృతిచెందాడు. ఎన్‌టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగోలను గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు (26), మట్టా వెంకటేశ్వరరావు, జిడుగు అయ్యప్పతో కలిసి ఆదివారం అర్ధరాత్రి వేర్వేరు ద్విచక్ర వాహనాల మీద ఏన్కూరు మండలం సోములగడ్డలోని బంధువుల ఇంటికి వెళ్తున్నారు. తోట వెంకటేశ్వరరావు ద్విచక్ర వాహనానికి గొండ్లపాలెం గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద కుక్క అడ్డు రావడంతో వెంకటేశ్వరరావు కుక్కను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రిజర్వాయర్ ఎడమ కాల్వలో పల్టీ కొట్టింది. దీంతో వెంకటేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందాడు. తమతో పాటు వస్తున్న వెంకటేశ్వరరావు ఎంతకీ రాకపోవడంతో వెతికిన బంధువులు వెంకటేశ్వరరావు మృతదేహాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై ఎస్సై అంకెవరపు వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దోపిడీ

పెనుబల్లి, జనవరి 27: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దోపిడీ జరుగుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్‌రావు ఆరోపించారు. సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇళ్లు మంజూరు చేసుకుంటున్నారన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదని, దరఖాస్తుల ప్రభుత్వమన్నారు. పేర్ల మహేష్, ఒరుగంటి రాము, భవానీ, శంకర్ పాల్గొన్నారు.

అధికార పార్టీ నేతలు చెప్తేనే కార్యదర్శి పనులు
కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు

రఘునాథపాలెం, జనవరి 27 : ప్రజలు, ప్రభుత్వానికి వారధిలా పనిచేయాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికార పార్టీ నేతల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తోంది. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా నిష్పక్షపాతంగా సేవలందించాల్సి ఉండగా అధికార పార్టీ నేతలు చెప్తేనే చేస్తానంటూ బాహాటంగా చెబుతోంది. రఘునాథపాలెం గ్రామ కార్యదర్శి తీరుపై విసుగెత్తిన బీఆర్ఎస్ పార్టీ నేతలు సోమవారం మాజీ ఉపసర్పంచ్ కుందే సాహెబ్ నేతృత్వంలో కలెక్టర్‌ను కలిసి గ్రామ మహిళా కార్యదర్శిపై ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఏ పనులైనా అధికార పార్టీ నేతలు చెప్తేనే చేస్తానని, ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ మాట్లాడుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యదర్శి నిర్లక్ష్యంతో గ్రామంలో సమస్యలు మూలుగుతున్నాయని, పైగా గ్రామ పంచాయతీ సిబ్బందిని డీపీవో ఇంటి పనులకు నిమిత్తం పంపిస్తోందని ఆరోపించారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

కలెక్టర్‌కు చేరిన స్పౌజ్ టీచర్ల ఫైల్

ఖమ్మం అర్బన్, జనవరి 27 : జిల్లాకు స్పౌజ్ విభాగంలో 36 మంది ఉపాధ్యాయులను బదిలీల్లో కేటాయించారు. వీరిలో ఒక ఉపాధ్యాయుడి పూర్తిస్థాయి వివరాలు శనివారం డీఈవో కార్యాలయానికి అందాయి. వీరికి ఆయా కేటగిరిల వారిగా ప్రభుత్వ, జిల్లా పరిషత్‌లలో పాఠశాలలను ఎంపిక చేసి కలెక్టర్‌కు ఫైల్ పెట్టారు. స్పౌజ్ నిబంధనల ప్రకారం దగ్గరగా ఉన్న పాఠశాలల వివరాలను కిలోమీటర్లతో సహ పరిగణించి వారికి వర్తించే పాఠశాలలను కేటాయిస్తూ రూపొందించిన ఫైల్ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు చేరింది. మంగళవారం ఫైల్‌కు ఆమోద ముద్ర లేదా ఒకటి రెండు మార్పులు ఏమైనా ఉంటే సంబంధిత ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలలు కేటాయించే అవకాశం ఉన్నట్లు విద్యాశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. సోమవారం డీఈవో సోమశేఖరశర్మ స్పౌజ్ టీచర్లకు సంబంధించిన వివరాలను అదనపు కలెక్టర్‌కు కలిసి వివరించారు.

డీఈఓపై టీపీటీఎఫ్ ఫిర్యాదు...

స్పౌజ్, పరస్పర బదిలీలకు సంబంధించి నియామకపు ఉత్తర్వులు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని, వీరికి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉండగా, నేరుగా ప్లేస్‌లను కేటాయించి ఉత్తర్వులు ఇవ్వడానికి ఫైల్ పెడుతున్నారని డీఈవోపై కలెక్టర్, అదనపు కలెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌కి టీపీటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అన్ని జిల్లాల్లో ఒకలా ఖమ్మంలో మరోలా ఉందన్నారు. ఫిర్యాదులో పలు అంశాలను పేర్కొన్నారు. టీపీటీఎఫ్ ఫిర్యాదు మేరకు అదనపు కలెక్టర్ డీఈవో నుంచి వివరాలు సేకరించి నిబంధనలు అమలుపర్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి ఉన్నారు.

పురోహితుడు దేవులపల్లి శివరామయ్య మృతి

కూసుమంచి, జనవరి 27: కూసుమంచి గ్రామానికి చెందిన పురోహితుడు దేవులపల్లి శివరామయ్య శాస్త్రి(98) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి


రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, జనవరి 27: ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. సోమవారం పాపులేషన్ రీసెర్చ్‌సెంటర్ కమిటీ సభ్యులతో కలిసి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. పెనుబల్లి ఆసుపత్రిలో ఇన్ పేషెంట్, ఔట్‌పేషెంట్లను కలుసుకొని ప్రజలు ఆరోగ్య వివరాలు స్వయంగా తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం

పెనుబల్లి, జనవరి 27: మండల పరిధిలోని వీ.ఎం.బంజర గ్రామానికి చెందిన పరిమి రాఘవకుమార్ సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీ.ఎం.బంజర వారి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి మృతుడి నేత్రాలను సేకరించి ఖమ్మం నేత్రనిధికి అందించారు. ఎస్.కే.అబ్దుల్‌సలాం, శ్రీధరాల సుబ్బారావు, నాళ్ల జయరాం, పెరుమాళ్ల రామారావు, బజ్జూరి నాగేశ్వరరావు, ఎస్.అనంత్, సుంకర సత్యనారాయణ, శీలం మాధవరెడ్డి, అన్నపురెడ్డి వెంకటేశ్వరరావు, వనమా సత్యప్రసాద్, మిట్టపల్లి సత్యనారాయణ, మిట్టపల్లి నరేందర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌ను కలిసిన కూరగాయల వ్యాపారులు

చైర్మన్, వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న వ్యాపారులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 27 : ఖమ్మం నగర వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వై హన్మంతరావు, టీ రమేష్‌ను హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వ్యాపారులు కలిశారు. సోమవారం అసోసియేషన్ అధ్యక్షుడు తోట రామారావు ఆధ్వర్యంలో సంఘం సభ్యులు చైర్మన్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గోపిశెట్టి నాగేశ్వరరావు, గోళ్ల అవినాష్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రవికుమార్, సతీష్, వెంకన్న, నర్సింహారావు, రామకృష్ణ, వీరభద్రం, రాజేంద్ర ఉన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థికి నగదు వితరణ

బోనకల్లు, జనవరి 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటిన జీడీ శ్రీబాల విద్యార్థినికి హైదరాబాద్‌కు చెందిన శకునవీటి పాపారావు, సుబ్బమ్మ మెమోరియల్ ట్రస్టు నుంచి రూ.20 వేలు నగదు ప్రోత్సాహక బహుమతిని సోమవారం అందజేశారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ట్రస్టు నిర్వాహకులు అంజని నగదు సాయం అందించినట్లు హెచ్ఎం గోపినంద్ తెలిపారు.

సీఐ మధుకు సన్మానం

మధిర, జనవరి 27: మధిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డీ.మధు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సీఐ ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా మధిర సేవా సమితి సభ్యులు సోమవారం సన్మానించారు. పల్లపోతుల ప్రసాదరావు, యర్రా లక్ష్మణరావు, వందనపు శ్రీనివాసరావు, వేముల నవీన్‌కుమార్, ఎస్.కే.సైదా, కోనా శ్రీనివాసరావు, వీరభద్రరావు, సత్యనారాయణ, వెంకటనారాయణ పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న ఆటోను అడ్డుకున్న గ్రామస్తులు

కారేపల్లి, జనవరి 27: మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామంలో సోమవారం మద్యం తరలిస్తున్న ఆటోను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వగా మాకు సంబంధం లేదని చెప్పడంతో స్థానిక పోలీసులకు తెలిపారు. ఎస్సై ఎన్.రాజారాం అక్కడకు చేరుకొని మద్యంతో పాటు ఆటోను కారేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆర్ఐ జార్జ్ పంచనామా నిర్వహించి తహసీల్దార్‌కు అందజేశారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బోనకల్లు, జనవరి 27: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఓ వ్యక్తి కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లమోతు నాగేశ్వరరావు మద్యం షాపు ద్వారా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్నాడని కొంతమంది గ్రామస్తులు నాగేశ్వరరావుపై మధిర ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం మద్యం సీసాలను అమ్ముతున్నాడని వారి ఇంటికి వచ్చి తనిఖీ చేశారు. అతని వద్ద ఎటువంటి మద్యం సీసాలు లేకపోవడంతో తిరిగి వెళ్లారు. కొందరు వ్యక్తులు మళ్లీ మద్యం విక్రయిస్తున్నాడని సోమవారం మరోసారి టాస్క్‌ఫోర్సు అధికారులకు ఫిర్యాదు చేశారు. టాస్క్‌ఫోర్సు పోలీసులు బెల్ట్‌షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్నాడన్న నెపంతో నాగేశ్వరరావు ఇంటిని మొత్తం తనిఖీ చేశారు. అతని వద్ద కొన్ని బీరు మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. ఈ విషయంపై నాగేశ్వరరావు తనపై కావాలని సమాచారం ఇస్తున్నారని మనోవేదనతో ఇంటిలో ఉన్న కలుపు మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని వెంటనే 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో 5 బెల్ట్‌షాపులు ఉన్నప్పటికీ కేవలం ఒక బెల్ట్‌షాపుపై కక్షపూరితంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై గ్రామస్తులు మండిపడుతున్నారు.